జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు : 14






2 లో..

మల్లేపల్లిలో వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం

## నాణ్యమైన విద్యను అందించడమే

# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**
**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను చేపట్టింది**



నిడమానూరు, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):

నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను చేపట్టిందని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం నిడమనూరు మండలంలోని ...మిగతా 2లో




## డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

2 లో..

## పెండింగ్ పనులను త్వరితగతిన

# పూర్తి చేయాలి

**-రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనుల పరిశీలన**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



వార్త 2లో



## పదవి విరమణ పొందిన

# పోలీసు అధికారులకు ఘన సన్మానం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కుటుంబ సభ్యులకు చేయూత, చెక్కు అందజేత**

నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐలు ఫరీద్, నిరంజన్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం ఒక బాధ్యతాయుతమైన సేవ అని, ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.

వార్త 8లో

# నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**

**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను చేపట్టింది**

(మొదటి పేజీ తరువాయి)

ఊట్కూరు గ్రామంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డితో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. కేజీ టు పీజీ వరకు ఒకే ప్రాంగణంలో అన్ని కులాల వారికి సమగ్ర విద్యా సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు.ఈ పాఠశాలలో చిన్నారులు కిండర్ గార్డెన్ (ఖ+)లో చేరి పీజీ డిగ్రీ పూర్తయ్యే వరకు నిరంతరాయంగా విద్యను కొనసాగించేలా రూపకల్పన చేశారన్నారు. ఆధునిక సౌకర్యాలతో,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.విశాలమైన,స్మార్ట్ క్లాస్ రూములు, ఆధునిక సైన్స్ ,కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీ ,రీడింగ్ హాల్,విశాలమైన ప్లే గ్రౌండ్ , క్రీడా మైదానాలు,బాలురు, బాలికల కోసం వేర్వేరు హాస్టల్ భవనాలు,హైజినిక్ డైనింగ్ హాల్ ఇందులో ఉంటాయన్నారు. పరిశీలించిన స్థలం విస్తీర్ణం, రవాణా సౌకర్యం, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల అనుకూలతలను కలెక్టర్ సమీక్షించారు. పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి, విద్యార్థులకు మంచి వాతావరణంలోవిద్యను అందించాలన్నారు.అనంతరం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూర్ జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని అన్నారు. ఒకే ప్రాంగణంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ �వ కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ప్లేగ్రౌండ్‌లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి



ఉపయోగపడే పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభమైతే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూల్ కి కావలసిన భూసేకరణ కోసం ఊట్కూరు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు,నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,హాలియ మున్సిపాలిటీ చైర్మన్ చింతలచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌనిరాజారమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ సర్పంచ్ లు నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ విజయ్,పోలే దేవిక్,ముంగిశివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచ్ వసుమతి, ఐతగోనిమధు ,చెరక సంధ్య శ్రీను,రూపని పుష్పలత కృష్ణయ్య ,అంకతి రజిత గిరి,పాక లింగయ్య ,చిత్రం సంతోష్ ,లింగంపల్లి రవి,ఉప సర్పంచ్ దేవిరెడ్డి నాగిరెడ్డి, నాగార్జున,పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కేశబోయిన జానయ్య,మేరెడ్డి వెంకట్ రమణ,తదితరులు పాల్గొన్నారు .



# మల్లేపల్లిలో వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం

**ఐదు రోజుల శిక్షణ ముగింపు -- సర్టిఫికెట్లు అందుకున్న వార్డు సభ్యులు**

**గ్రామాభివృద్ధికి సిద్ధమైన వార్డు సభ్యులు**

కొండ మల్లేపల్లి,ఫిబ్రవరి 27, ( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీలో జరిగిన ఐదు రోజుల పాటు నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వ్యవస్థ, వార్డు సభ్యుల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ తదితర అంశాలపై ట్రైనింగ్ ఆఫీసర్లు సవివరంగా అవగాహన కల్పించారు.ముగింపు కార్యక్రమంలో మల్లేపల్లి ఎంపీడీవో, మల్లేపల్లి సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, సమయానికి పరిష్కారం చూపడం వార్డు సభ్యుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్లు,నవీన్, మధుసూదన్, సేవాలాల్ మరియు మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

**- ఎస్ పి శరత్ చంద్ర పవార్**

**- కంటి చూపు బాగుంటేనే ప్రయాణం క్షేమం : ఎమ్మెల్యే జైవీర్**

హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి)






రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హాలియా పోలీస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.స్పష్టమైన చూపు లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు.డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ఓవర్ లోడింగ్ ఓవర్ స్పీడ్ ర్యాష్ డ్రైవింగ్ సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు.కార్యక్రమంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు రాజా రమేష్ యాదవ్,రాజా ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ రఘు, సిఐ లు సతీష్ రెడ్డి,శ్రీను నాయక్, ఎస్ ఐ సాయి ప్రశాంత్ రిటైర్డ్ సిఐ అంజయ్య,పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనుల పరిశీలన**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

హుజూర్ నగర్, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైతే ఎక్కువ మంది లేబర్ తీసుకొని పనులు పూర్తి చేసి మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడానికి సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ లో మధ్య గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ వంటి అన్ని రకముల పెండింగ్ పనులు పూర్తిచేయాలని, ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్దార్థ, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ కవిత, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



**ఆలేరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన ఆలేరు మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా అందలో భాగంగా మున్సిపల్ చైర్మన్ బీజాని బాలమణి భాస్కర్, వయసు చైర్మన్ అంగడి ఆంజనేయులు, పాకాల మౌనిక, వాన రాశి మరియమ్మ, యాట శివ, బీజాని కళ్యాణి మధు, పసి కంటి సంపత్, బొట్ల సంపత్ జట్ట నీరజ జూకంటి సంపత్ తదితరులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఆలేరులో ఉండే ప్రధాన సమస్యల మీద ఆలేరు పట్టణంలో మున్సిపల్ బిల్డింగ్ నిర్మాణం మెయిన్ రోడ్డుపై మున్సిపల్ మడిగల నిర్మాణం అలాగే చెత్త డంపింగ్ యార్డ్ ఆలేరు పట్టణంలో ముఖ్యమైన ప్రాంతాల్లో స్మశాన వాటికలను నిర్మాణం చేయుటకు తమ వంతు కృషి చేయగలరని విన్నవించడం జరిగిందన్నారు. అలాగే ఆలేరు అభివృద్ధి కోసం ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం అందరం పార్టీలకు అతీతంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుజన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వీరేశం జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల సత్యం, సొల్లేటి ప్రకాష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్చార్జి రవీందర్ పట్టణ వైశ్య సంఘం నాయకులు అంజయ్య, సరపు సంతోష్, మురారి, వెంకటేష్ ,అశోక్ ,రామన్న ,రవి ,మల్లేశం, ఉపేందర్ ,రాజేశ్వర్ ,శ్రీధర్ ,కుమార్, శ్రీధర్, నాగరాజు ,నాగయ్య చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మండల నూతన తహసీల్దార్ గా సేకూరి జగన్

**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

భువనగిరి,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)భువనగిరి,మండలం నూతన తహసీల్దార్ గా,పదవి బాధ్యత లు స్వీకరించిన జగన్ మోహన్ ప్రసాద్,ను కలిసి శాలువాతో సత్కరించి,స్వీట్ అందజేసి శు భాకాంక్షలు తెలిపిన, మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి ఇస్తియాక్ అహ్మద్,ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,మృదు స్వభావి స్నేహ శీలి,రైతుల,మరియు, సామాన్య ప్రజల సమస్య లు తీర్చడం లో దిట్ట,మంచి మనసు కలిగి,ఎల్లప్పుడూ ప్రభుత్వం అందించే పథకాలు పేద,ప్రజలకు అందాలనే తాపత్రయ పడే తహసీల్దార్ సేకూరి జగన్ అన్నారు. ఇటువంటి అదే విధంగా కార్యాల యానికి వచ్చే వారితో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని అందరి మన్ననలు పొంది అన్ని కులాల వర్గాల వారికి మేలు చేకూర్చే తహసీల్దార్ గా జగన్ రావడం సంతోషకరమైన విషయమని అన్నారు.అలాగే విద్యార్థులకు సామాన్య,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది,కలగకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ కోట్ల కళ్యాణ్ సీనియర్ అసిస్టెంట్ లోకేందర్ రెడ్డి, పట్టణ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు సైదా బలరాం,రెవిన్యూ సిబ్బంది పాండు,మహేష్ పాల్గొన్నారు..



# మోత్కూర్‌లో ఆధ్యాత్మిక క్షేత్రం









## ప్రాచీన స్వయంభు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల ఆరాధ్యదైవం

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో వెలసిన స్వయంభు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంతీయంగా విశేష ప్రాధాన్యం పొందిన ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలిచింది. ప్రాచీన కాలం నాటి ఈ ఆలయం స్వయంభువుగా వెలసిన శివలింగంతో భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

**స్వయంభువుగా వెలసిన శివలింగం**

స్థానికుల కథనాల ప్రకారం శతాబ్దాల క్రితమే ఈ ప్రాంతంలో శివలింగం స్వయంగా వెలసిందని చెబుతారు. అందుకే ఈ క్షేత్రానికి “స్వయంభు” అనే ప్రత్యేకత లభించింది. ప్రతి సోమవారం, ప్రదోష కాలంలో, కార్తీకమాసంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి జాగరణ, అభిషేకాలు నిర్వహిస్తారు.

**చారిత్రక ప్రాధాన్యం**

ఈ ఆలయం చుట్టూ ఉన్న నిర్మాణ శైలి, రాతి శిల్పాలు ప్రాచీన శైవ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయి. పూర్వకాల రాజుల కాలంలో ఈ ఆలయానికి అభివృద్ధి కల్పించబడినట్లు పెద్దలు చెబుతున్నారు. ఆలయ ప్రాంగణంలో నందీ విగ్రహం, ప్రాకార గోడలు భక్తులకు ఆకర్షణీయంగా ఉంటాయి.

**భక్తుల విశ్వాసానికి నిలయం**

గ్రామ ప్రజలు మాత్రమే కాకుండా సమీప మండలాల నుండి కూడా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. వివాహాలు, వ్రతాలు, శివదీక్షలు ఇక్కడ నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. తమ కోరికలు తీరితే ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించడం భక్తుల ఆచారంగా మారింది.

**అభివృద్ధి అవసరం**

ప్రాచీనత కలిగిన ఈ ఆలయానికి మరింత అభివృద్ధి అవసరమని స్థానిక భక్తులు కోరుతున్నారు. ఆలయ పరిసరాల శుభ్రత, మౌలిక వసతుల మెరుగుదల, రహదారి సదుపాయం కల్పిస్తే ఈ క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందుతుందని భావిస్తున్నారు. మోత్కూర్‌లో వెలసిన ఈ స్వయంభు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తి, విశ్వాసం, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది.

**జర్నలిస్ట్ చింతల నర్సయ్య మోత్కూరు**

# పెద్దాపురం ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన కేంద్ర అధికారులు

**నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజాజ్యోతి)ః**

పీఎం పాఠశాలల తనిఖీలో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలను కేంద్ర సాంస్కృతిక శాఖ కమిషనర్ కమలేష్ కుమార్ మిశ్రా బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అధికారులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.తనిఖీ లో కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్పీ ప్యానెల్ బోర్డ్ విధానం అటల్ ల్యాబ్ , కెమిస్ట్రీ వంటి మొదలగు కార్యక్రమాల నిర్వహణను తనిఖీ చేశారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి ప్రశ్నలు వేసి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. మధ్యాహ్నం భోజనం పథకం గురించి విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు కంప్యూటర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉపయోగించే అన్ని రిజిస్టర్ల గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, పాఠశాల ఉపాధ్యాయులు పనితీరు పై కేంద్ర అధికారుల బృందం సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ జే డీ సోమిరెడ్డి, డీఈవో బిక్షపతి, సీఈవో శ్రీనివాస రావు, ఎమ్మార్వో దేవ్ సింగ్, జీసీడీవో అరుంధతి,ఎంఈవో మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

## మహిళా భవన నిర్మాణానికి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ శంకుస్థాపన

**మునగాల ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

మునగాల మండల కేంద్రంలో మహిళల కోసం నూతన భవన నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మంజూరైన పది లక్షలతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. మహిళల అభివృద్ధి సమావేశాలు శిక్షణ కార్యక్రమాల నిర్వాహనకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ ప్రజల సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ భవన నిర్మాణం చేపడుతున్నామన్నారు..ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, కాసర్ల కోటయ్య,పంచాయతి రాజ్ ఏఈ వసంత, ఏపీవో శైలజ, ఎం పి ఓ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు నెంబర్లు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉప్పుల యుగంధర్ రెడ్డి, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి)**

అర్హులైన పేద భూమిలేని నిరాశ్రయులకు సొంతింటి కల నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం అందిస్తోందని కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజార్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో మొదటి విడత మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేసి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడుతలో మంజూరైన ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి రెండవ విడత



ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే జైవీర్ సహకారంతో మంజూరు చేయుటకు కృషి చేస్తానని చెప్పారు.కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, ఐఎన్టియూసి అధ్యక్షుడు అన్వరుద్దీన్,కాతోజు ఎల్లయ్య చారి,వార్డు అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్లు బహూకరణ

## పూర్వ విద్యార్థుల సేవా గుణం

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మఠంపల్లి వివేకవర్ధని పాఠశాలకు చెందిన 1996 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. తమ గెట్-టుగెదర్ వేడుకను పురస్కరించుకుని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు స్ట్రక్చర్, 2 వీల్ చైర్లను బహూకరించారు. శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సూపర్డెంట్ దశరథకు వీటిని అందజేశారు. ఈ



సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని, పూర్వ విద్యార్థుల చొరవ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ, ఆసుపత్రి సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు పల్లె బాబు,రూబెన్, చలమారెడ్డి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపరాదు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 27,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టడం జరిగిందని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ చిన్న పిల్లలు వాహనాలు తొలకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు చేసే నేరమని, పిల్లలురోడ్డు ప్రమాదాలకు గురైనా, కారనమైనా తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలు ఇస్తే పిల్లల్లా సరదా కాస్త విషాదమవుతుందని సూచించారు.




అనేకచోట్ల మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు నమోదు అవుతూ చాలామంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని వికలాంగులుగా అవుతున్నారని గుర్తు చేశారు. కావున తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు ఇవ్వకూడదని కోరారు. మండల వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మైనర్ డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే అలాంటి వారిపై ప్రోత్సహిస్తున్న వాహన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు





**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):**

స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.కళాశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**మునగాల ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

మునగాల మండల పరిధిలోని ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు. చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మైనం శోభన్ బాబు, ముకుందాపురం పీహెచ్ సీ డాక్టర్ పూజ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తూరి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరాం నాగార్జున, పి.వీరస్వామి, జె వెంకటేశ్వర్లు, సీఆర్పీ కె.కోటేశ్వరరావు, ఎం.వెంకన్న, సిబ్బంది పి.రవి, అంగన్వాడీ టీచర్ రమణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడే పెద్దాపురంలో ఉచిత వైద్య శిబిరం

**నాంపల్లి, ఫిబ్రవరి, 27(ప్రజాజ్యోతి):**

మండలంలోని పెద్దాపురంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ బక్క రాంబాబు పాలక వర్గం సభ్యులు ఆధ్వర్యంలో నేడు కామినేని హాస్పటల్ నార్కట్ పల్లి వారిచే నేడు ఉదయం 9 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో షుగర్ బీపీ, మోకాళ్ళ నొపులు, వెన్నెముక సమస్య, హైడ్రోసిల్, హెర్నియా, కంటి చూపు సమస్యలు ,దగ్గు దమ్ము, ఆయాసం, కిడ్నీ లో రాళు ళ్ళ , చెదులో రాళ్ళు, డెంగు జ్వరం, చర్మ సంబంధిత సమస్యలు, ఊపిరి తిత్తుల సమస్య, దంతాల సమస్యలు ఉచితంగా వైద్యం అందించబడునని గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పాలకవర్గం తెలిపారు.

## ఇంద్రియాలలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కింద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బండి కవిత పెద్ద మల్లేష్ గౌడ్ కుటుంబానికి నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ చేతుల మీదుగా గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సామ మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం, పి.లింగస్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# ఐదు దశాబ్దాల స్నేహం.. ఆత్మీయ కలయిక

**కె.ఆర్.ఆర్ కళాశాల 1974-76 బ్యాచ్ స్వర్ణోత్సవ సమ్మేళనం**

**ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

కోదాడ ఐదు దశాబ్దాల క్రితం విడిపోయిన ఆ నేస్తాలు మళ్ళీ కలిశారు. నాటి గురువుల ఆశీస్సులు తీసుకుంటూ తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కోదాడలోని కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో 1974-76 విద్యా సంవత్సరంలో ఇంటర్ (సీఈసీ) చదివిన విద్యార్థులు శుక్రవారం పట్టణంలోని జీపెప్ సర్వీసెస్ సెంటర్‌లో స్వర్ణోత్సవ స్నేహ సమ్మేళనం నిర్వహించారు. ఈ వేడుకకు విశ్రాంత అధ్యాపకులు సి.హెచ్. ప్రభాత్ కుమార్ చౌదరి, శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, ఎం. భరతరావు, మేరీ కుట్టి జోసెఫ్, సుధాకర్ హాజరై విద్యార్థులను అభినందించారు. నేటి కాలంలో 50 ఏళ్ల నాటి బంధాలను గుర్తుంచుకోవడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు కె ఎస్ ఎన్ ప్రసాద్, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, పోతుగంటి వెంకటాద్రి, బొడ్ల మదన్ మోహన్, స్వామి పుల్లయ్య, కందిబండ ప్రభాకర్, వై భిక్షం, వెంకటేశ్వర్లు, జాఫర్, షబ్బీర్, మట్టా కృష్ణా రెడ్డి పలు ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు నాటి బోధనేతర సిబ్బంది ఆలా, భిక్షం, బహదూర్, నారాయణ పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేయాలి

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**



నార్కట్ పల్లి, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ):నల్గొండ రోడ్డుచౌరస్తా వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు నుండి లారీ అతివేగంతోటి వచ్చి షాపుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. గత రెండున్నర సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు పనులు ఆగిపోవడంతో వరుస సంఘటనలు జరిగి మృతి చెందుతున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత మండలలో రోడ్లు సరిగా లేక ఘటనలు జరగడం సిగ్గుచేటు ఈ ప్రభుత్వానికి కనీసం ఎమ్మెల్యే అయినా చొరవ చూపకపోవడం దుర్మార్గం మృతుల దగ్గరికి ప్రభుత్వ నుండి ఏ ఒక్కరు వచ్చి పరామర్శించకపోవడం దుర్మార్గం వెంటనే మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అలాగే నార్కట్పల్లిలో అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డును వెంటనే పూర్తిచేసి గ్రామాలకు కనెక్టివిటీ ఉన్న రోడ్లును వెంటనే అభివృద్ధి చేయాలని ఇలాంటి వరుస ఘటనలు మల్ల జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు లిఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బిజెపి మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, నోముల నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, ఎడ్ల మహాలింగం, నడింపల్లి శ్రవణ్ కుమార్, నీళ్లకంటి శ్రీకాంత్, మహేందర్, వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, మాదాసు నరేష్, గోదాల వెంకట్ రెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పసునూర్ జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సుల పంపిణీ

**నాగారం, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి.**

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పసునూర్‌లో పదవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లు మరియు మూడు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీ బత్తిని విష్ణుమూర్తి విద్యార్థులకు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు 2011-2012 బ్యాచ్‌కు చెందిన వారు ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పరికరాలను అందించడం ద్వారా వారికి ప్రోత్సాహం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు తమ పాఠశాలను మరువకుండా సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యర్ర హరికిషన్, కే. సైదులు, వై. శివకుమార్, కే. విజయలక్ష్మి, జీ. రాజు, ఆర్. శోభారాణి, బీ. కళమ్మ, కే. వెంకన్న, కే. రాములు, డీ. వీరస్వామి, జే. శ్రీదేవి, భాస్కరాచారి, వీరయ్య, పద్మ తదితరులు పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు



# పసిపాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**అడ్డగూడూరు ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి )**

నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందును కాలితో తన్ని ఆ పసిపాప ప్రాణాలు తీసిన కారకులను శిక్షించాలని చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు అక్కినపల్లి నరసయ్య అన్నారు పసిపాప మృతికి కారకులైన వారిని శిక్షించాలని పలుపార్టీల నాయకులు ప్రజా సంఘాల తో కలిసి రజక సంఘం నాయకులు నాగర్ కర్నూల్ లో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంతో మల్లన్న దేవుని దర్శనానికి వెళుతుండగా కొంతమంది అగ్రకులానికి చెందిన వారు అడ్డుకొని, రెండు నెలల పసికందు ఉందని కూడా చూడకుండా దాడికి పాల్పడడంతో పసిపాప మృతి చెందిందన్నారు గొడవలు జరగకుండా చూడాల్సిన సర్పంచే ఈ దారుణానికి ప్రధాన కారకుడైన సర్పంచ్ ని పదవి నుంచి తొలగించాలన్నారుఈ సంఘటనకు బాధ్యులైన వారిపై



పోలీసులు కఠిన చర్యలు తీసుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మనవడు జంపయ్య, ఐలమ్మ ముని మనుమరాలు సంధ్యారాణి, ముని మనుమడు రమేష్, షర్టు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# భక్తుల భక్తి ప్రవాహంలో చక్రస్నానం మహోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి వైభవాలతో ఘనంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని ఆలయం పండుగ శోభతో అలంకరించబడగా, ఉదయం నుంచి ప్రత్యేక పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యహోమం, పూర్ణాహుతి, బలిహరణం, చక్రస్నానం వంటి వైదిక కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా నివేదనం సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పుష్పాలంకరణలతో సుందరంగా ముస్తాబైంది. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు బలి!!

**-ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**తక్షణమే లోపాలను సవరించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచన**

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి ): గ్రానైట్ లోడుతో నల్లగొండ నుంచి నార్కట్ పల్లి మండల కేంద్రంలోకి వస్తున్న లారీ నల్గొండ చౌరస్తా వద్ద రోడ్డు అసంపూర్తిగా కంకర తేలి గుంతల మాయంగా అదుపుతప్పి ఎదురుగా ఉన్న మెడికల్ షాప్ లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో పుట్ పాత్ పై ఉన్న పండ్ల బండి ముందు పండ్లను కొనుగోలు చేయడానికి వచ్చిన మాంద్ర గ్రామానికి చెందిన మేడి కృష్ణ (38) ను లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. గత రోజుల క్రితం ఇక్కడే 4 ప్రమాదాలు జరిగాయి. నెల క్రితం ఇదే చౌరస్తాలో డీసీఎం నల్లగొండ నుంచి అతి వేగంగా వస్తూ రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా ఉన్న షాపులోకి దూసుకెళ్లింది. నల్లగొండ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మెడికల్ షాపులో లారీ దూసుకెళ్లిన ప్రమాద ఘటన స్థలాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శు క్రవారం డిఎస్పీ కె.శివరాం రెడ్డిలతో కలిసి పరిశీలించి మాట్లాడుతూ రోడ్డు సమాంతరంగా లేక నిర్మాణ లోపాలు డ్రెయినేజీ వ్యవస్థ, అడ్డదిడ్డగా ఉన్న సైన్ బోర్డ్ లేకపోవడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించారు. సమస్యలను తక్షణమే సవరించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. వాహనాల నిలుపుదల స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని, పాదచారులకు వాహన దారులకు భద్రత కల్పించాలని కోరారు. లారీ రూపంలో వచ్చిన మృత్యువు ఓ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. చిన్న తనంలో తల్లిదండ్రులను కోల్పోయిన మాంద్ర గ్రామానికి చెందిన మేడ కృష్ణ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నలుగురు అన్నదమ్ముల్లో ఇప్పటికే ఒకరు మృతి చెందారు. ఇప్పుడు కృష్ణ మృతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# అంజనీ లో రక్తదాన శిబిరం

**జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా**

**67 మంది ఉద్యోగుల స్వచ్ఛంద రక్తదానం**



**చింతలపాలెం ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

55వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియా రోగులకు మద్దతుగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. వెంకట్ రాజు శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం మహోన్నత సేవ అని పేర్కొంటూ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు 67 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ రక్తదానం తలసేమియా రోగుల ప్రాణాలను కాపాడటంలో కీలకంగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగింపులో రక్తదానం చేసిన ఉద్యోగులను మేనేజింగ్ డైరెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు, శ్రీమన్నారాయణ, రాంప్రసాద్, సీపీపీ మేనేజర్ సురేష్, వెంకట్ రాజు, నవీన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమే గెలిచింది..

**కెసిఆర్ ను దెబ్బతీయడానికే లిక్కర్ కేసు పెట్టిన బిజెపి**

**కవితక్క కు సిబిఐ కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడం హర్షనీయం**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను రాజకీయంగా దెబ్బతీయడానికే బిజెపి ప్రభుత్వం కవితక్క పై లిక్కర్ కేసులు పెట్టి వేధించిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. శుక్రవారం అయిన మాట్లాడుతూ బిజెపి అక్రమంగా పెట్టిన లిక్కర్ కేసు నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడం తోనే బిజెపి కుట్రలు బట్టబయలు అయ్యాయి అన్నారు. రాజకీయంగా కేసీఆర్ను ఎదుర్కోలేక అక్రమ కేసులను పెట్టి వేధించిందని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో ఓడించడానికి పెట్టిన కక్షపూరిత కేసులతో ప్రజలకు తీరని అన్యాయం మిగిల్చారని విమర్శించారు. అక్రమ కేసులతో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారన్నారు. అన్యాయంగా కేసులను పెట్టిన వారి గురించి ప్రజలు ఆలోచిస్తున్నారని వివరించారు. రానున్న రోజుల్లో మళ్లీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని యాదయ్య గౌడ్ వివరించారు.



# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి)**

సొంత నిధులతో 2వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు ప్రజలకు తన సొంత నిధులు రూ.25000 రూపాయల ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఎస్ పి శరత్ చంద్ర పవార్ ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరమని చెప్పారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో చోరీలు గొడవలు రోడ్డు ప్రమాదాల వంటి సంఘటనలో నిందితుల కదలికలను గమనించి కేసులను తొందరగా చేయించవచ్చని చెప్పారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ ను ఎమ్మెల్యే,ఎస్పీ అభినందించారు.

# సరదా కారదు విషాదం

## -మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్

## -ఎస్సై మోహన్ బాబు

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**

తల్లిదండ్రులు మైనర్ల కు సరదాకు వాహనాలు ఇవ్వడం ద్వారా అది కాస్త విషాదమవుతుందని హుజూర్నగర్ ఎస్సై మోహన్ బాబు అన్నారు. శుక్రవారం అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని ఎస్సై అన్నారు.మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై



స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం అనేది తల్లిదండ్రులు చేసే నేరమని మైనర్ డ్రైవింగ్లో రోడ్డు ప్రమాదాలకు గురైతే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మైనార్ డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే వాహన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తీర్థయాత్రలకు వెళ్లే వారికోసం టూరిస్ట్ రైళ్ళు

## తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం

## భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులో

## ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్

## ప్రత్యేక ప్యాకేజీలతో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు హైదరాబాద్ నుండి





**నల్లగొండ టౌన్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది.తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చ్ 21వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ లలో 6 ప్రత్యేక ప్యాకేజీలను భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ వివరాలు ,దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగ ంతో ఎస్సీ జెడ్ బి కన్యాకుమారి, త్రివేంద్రం,త్రిచి ,తంజావూర ఈ యాత్ర మార్చ్ 21వ తేదీన ప్రారంభమై 28 వ తేదీ వరకు ఉంటుంది.ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై జనగాం,కాజీపేట,వరంగల్, మధిర,విజయవాడ,తెనాలి, ఒంగోలు,నెల్లూరు,గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది.2 సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ఎస్సీ జెడ్ బి జి55, ఉజ్జయిని, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్ ,ద్వారక నాగేశ్వర్,సోమనాథ్ సోమనాథ్,పూణే భీమశంకర్,నాసిక్ త్రయంబకేశ్వర్,ఔరంగాబాద్ గ్రీష్ణేశర్.ఈ యాత్ర ఏప్రిల్ 14వ తేదీన ప్రారంభమై24 వ తేదీ వరకు ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం ,విజయవాడ,గుడివాడ,భీమవరం,తణుకు,నిడదవోలు,రాజమండ్రి,సామర్లకోట,తుని,దువ్వాడ, ఎందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది.4.హరిద్వార్–మాతా వైష్ణోదేవి–రిషికేష్–యాత్ర: ఎస్సీ జెడ్ బి జి57 మధుర ,బృందావనం,మాతా వైష్ణోదేవి,హరిద్వార్,రిషికేశ్.ఈ యాత్ర మే12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500,3 ఏసీ ధర 25,700, 2 ఏసీ ధర 33,400.ఉంటుంది ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై భువనగిరి, జనగాం,కాజీపేట, పెద్దపల్లి,మంచిర్యాల్,బెల్లంపల్లి,సిర్పూర్ కాగజ్ నగర్,బల్హార్ష, వార్ధా డ నాగ్పూర్ మీదుగా వెళ్తుంది.5.అరుణాచలం– చిదంబరంతో దివ్య దక్షిణ యాత్ర ఎస్సీ జెడ్ బిజి58 తిరువణ్ణామలై అరుణాచలం రామేశ్వరం,మధురై,కన్యాకుమారి,త్రిచి,తంజావూరు చిదంబరం ఈ యాత్ర మే24 వ తేదీన ప్రారంభమై మే 31వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,500,3 ఏసీ ధర 21,700, 2 ఏసీ ధర 27,900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం,మధిర,విజయవాడ, తెనాలి,ఒంగోలు,నెల్లూరు, గూడూరు,రేణిగుంట మీదుగా వెళ్తుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కాజీపేట,వరంగల్,ఖమ్మం, విజయవాడ,గుడివాడ, భీమవరం టౌన్,తణుకు, నిడదవోలు,రాజమండ్రి, సామర్లకోట,తుని,దువ్వాడ, పెందుర్తి,విజయనగరం మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు..రైలు,బస్సు,హటరీటల్,అన్ని భోజనాలు ఉదయం అల్పాహారం ,భోజనం ,వాటర్ బాటిల్,టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు,ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం.కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని ఆయన తెలియజేశారు.టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030727,9281030734, 9281030744,9281030759 లకు సంప్రదించాలని.మరిన్ని వివరాలకుషషష.అతీవ్శీశిబతీఅం.ఎశీవ వెబ్సైట్ ని సంప్రదించాలని తేలిపారు. భారత్ గౌరవ్, దేశీయ విమాన ప్యాకేజీపై ఎల్ టి సి వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమాన ప్యాకేజీలు, మరియు యాత్రలను వినియోగించుకోవాలని పి.వి.వెంకటేష్ అసిస్టెంట్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టూరిజం డిపార్ట్మెంట్ సభ్యులు శ్రీకాంత్, సతీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ గణేష్ కూతురిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే : పద్మావతి

**మోతె ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి ):**

శుక్రవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి గణేష్ రేవతిల కుమార్తె అన్నప్రాసన కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చేతుల మీదుగా పాపకి అన్న ప్రసన్న చేసి పాపని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోటూరు బాబు, కాంగ్రెస్ పార్టీ మోతే మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండ్ల లక్ష్మారెడ్డి, తదితర గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు .



# పసికందు ప్రాణం పోవడం హృదయ విదారకం

**కుమ్మెర దాడి నిందితులను కఠినంగా శిక్షించాలి**

**నందికొండలో ఎస్సీ,ఎస్టీ,బీసీ సంఘాల భారీ నిరసన**

**దళిత,బహుజన నేతల ఆగ్రహం**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి**



నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజక సామాజిక వర్గంపై జరిగిన అమానుష దాడిని నిరసిస్తూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రజా సంఘాలు గళమెత్తాయి.శుక్రవారం స్థానిక హిల్ కాలనీ బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ,ఎస్టీ,బీసీ సంఘాల నాయకులు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కుల వివక్షతో జరిగిన ఈ దాడి తెలంగాణ సమాజానికే మచ్చ అని వారు తీవ్రంగా ఖండించారు, ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఇంకా కుల వివక్ష కొనసాగడం దురదృష్టకర మన్నారు,దేవాలయంలోకి రజకులను అనుమతించకుండా అడ్డుకోవడమే కాకుండా,వారిపై భౌతిక దాడులకు పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు,అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన చోట ఇలాంటి అమానవీయ ఘటనలు జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు,కుమ్మెర ఘటనలో స్థానిక సర్పంచ్ మరియు పోలీసు యంత్రాంగం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని నాయకులు ఆరోపించారు,ఈ ఘర్షణల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన పసికందు కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం భారీ ఆర్థిక సహాయం ప్రకటించాలనరు,దాడికి పాల్పడిన నిందితులను గుర్తించి వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చెయ్యాలని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు,దళిత బహుజన సంఘాల నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కుటుంబ సభ్యులకు చేయూత, చెక్కు అందజేత**

**నల్గొండ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐలు ఫరీద్, నిరంజన్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం ఒక బాధ్యతాయుతమైన సేవ అని, ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. విధుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిబద్ధతతో పనిచేసిన ఈ అధికారుల సేవలు శాఖకు ఆదర్శప్రాయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు.అలాగే ఇటీవల విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది షేక్ తాయూబ్,మరియాదాస్ ల కుటుంబ సభ్యులు సభానా,లక్ష్మిలను పరామర్శిస్తూ, వారికి ఆర్థిక సహాయంగా మంజూరైన చేయూత చెక్కును జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి,విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన సిబ్బంది సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగం పోలీస్ శాఖకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన ఆర్థిక సాయంతో పాటు, పోలీస్ సంక్షేమ నిధి ద్వారా కూడా సహాయం అందించనున్నట్లు ఎస్పీ గారు పేర్కొన్నారు. మరణించిన సిబ్బంది కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల విద్య, కుటుంబ భద్రత వంటి అంశాలలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్,ఏవో శ్రీనివాస్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, కుటుంబ సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# బౌద్ధ శిల్ప సంపదను,సంస్కృతిని కాపాడాలి

**ప్రముఖ రచయిత పున్నా కృష్ణమూర్తి**

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ కి ఇరువైపులా ఉన్న బౌద్ధ శిల్ప సంపదను,ఆచార్య నాగార్జున కాలమనాటి శిల్ప సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని ప్రముఖ రచయిత పున్న కృష్ణమూర్తి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయం లో శుక్రవారం నాడు ధరణికోట నాగార్జునకొండ శిల్పకళ పై పరిశోదాత్మక పుస్తకం అమరావతి ఆర్ట్ "ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ



అమరావతి ఆర్ట్స్ (ధరణికోట),నాగార్జున కొండల చారిత్రక ప్రాముఖ్యతని కొనసాగించాలని కోరారు.ఆచార్య నాగార్జున కి సంబంధించిన శిల్పాలు లండన్ లోని మ్యూజియంలో అమరావతి ఆర్ట్ గ్యాలరీ పేరున వేలాది మందిని ఆకట్టుకుంటున్నాయని,ఇటువంటి శిల్ప సంపదకు నాగార్జునసాగర్ లో గుర్తింపు లేకపోవడం బాధాకర విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు తెలుగు రాష్ట్రాలలో అమరావతి,నాగార్జునకొండ చరిత్రతో సంబంధం ఉన్న సంస్థలు,వ్యక్తులు ,రాజకీయపక్షాలు, రచయితల ు,కవులు ఈ సంస్కృతిని,సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .అనంతరం మట్టి మనిషి వేలేపల్లి పాండుర ంగారావు,గ్రంథాలయ ఉద్యమనాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింహా మాట్లాడుతూ దాసి సుదర్శన్ కళా నిలయంలో కళలు, సాహిత్యము,శిల్పకళలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఏప్రిల్ 1వ తేదీన దాసి సుదర్శన్ రెండవ స్మారక వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు గా తెలిపారు.అన్నారు.ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ స్మారక కళానిలయం చైర్మన్ మోహన్ రాజు,సమత ప్రసాద్ కిరణ్మయి విష్ణుమూర్తి,బాలఈశ్వర్ ,స్వతంత్ర, గురువయ్య,సర్వారెడ్డి, టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు

**హుజూర్ నగర్,ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):**

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అని ఎస్సై బండి మోహన్ బాబు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ఉస్మానియా మసీద్ ఆవరణ నందు ఎస్సై బండి మోహన్ బాబు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించి వారి ఉపవాస దీక్షలను విరమింప చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవించుకుంటూనే, ఇతర మతాలను కూడా గౌరవించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలనీ ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉస్మానియా మస్జిద్ కమిటీ వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, షేక్ బాజీ ఉల్లా, మాజీ కార్యదర్శి సయ్యద్ రఫీ, ఎండి అజీజ్ పాషా, షేక్ సైదా, ఎండి షఫీ, షేక్ మజీద్, షేక్ జానీ పాషా, నయీమ్, షేక్ అలీ, కానిస్టేబుల్ షేక్ అలీమ్ మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలు, పాల్గొన్నారు.



# మైనారిటీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కలెక్టర్ కు ఘన సన్మానం





**భువనగిరి,ఫిబ్రవరి 27**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి, జిల్లా నూతన కలెక్టర్ గా విచ్చేసిన అనురాగ్ జయంతి ని,తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు కలిసి,పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మైనారిటీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలను ఉద్దేశించి మాట్లాడుతు,రంజాన్ మాసం లో మైనారిటీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించిందని అన్నారు.అదే విధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖలలో పని చేసే మైనారిటీ ఉద్యోగులు తనకు సహకారం అందజేసి నిజాయితీ గా,నిబద్ధత తో పని చేయాలనీ సూచించారు.అదే విధంగా,అందరం కలిసి ప్రజా ప్రభుత్వం లో పేద ప్రజలకు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ ఎంప్లాయిస్ యూని యన్,లాయక్ అలీ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారోఖి మాట్లా డుతూ,జిల్లా కలెక్టర్ కి మా మైనారిటీ డిపార్ట్మెంట్, తరఫున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో, ఎంప్లాయిస్ యూనియన్ ట్రెజరర్ సయ్యద్ సఫియోద్దీన్,కార్యదర్శి ఎండీ అఫ్జల్,ఎండీ ఫారూఖ్, నాయకులు ఎండీ ఖయ్యుమ్, మజీద్,జాఫర్,ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ ఖర్చులకు 50000 వేలు అందజేత



**ఆలేరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి బైరంనగరం వెళ్లే దారిలో పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టారు నిర్మాణ ఖర్చులకు గాను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తన వంతు ఆర్థిక సహాయంగా 50వేల రూపాయలు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గంగుల శ్రీనివాస్, నంద మహేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, వార్డు మెంబర్ బల్లెపు సంపత్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, శంకర్, రాములు, రవి, భాస్కర్ ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు సమస్యలు పరిష్కరించాలని ఎస్సీకి వినతి పత్రం......

**మోతె ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి)**

సర్వారం గ్రామ పంచాయతీ పలు వీధులలో ఎస్సీ ఎస్టీ కాలనీ లో కరెంటు లైన్ ల సమస్యలు పరిష్కరించాలని నూతన లైన్లు గురించి అదేవిధంగా రైతుల పొలాల వద్ద ఉన్న ట్రాన్సారం లకు ఆన్ ఆఫ్ చేసుకోవడానికి సమస్య గురించి ఈరోజు సూర్యాపేట జిల్లా టిజిఎస్పీడీసీఎల్ ఆఫీసులో ఎస్సీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సర్వారం సర్పంచ్ మూడు నగేష్ గారు వినతి పత్రం అందజేసి వివరించడం జరిగింది.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాడలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

**ఆలేరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

కీ.శే.,చాడ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ చాడ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ పాఠశాలలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నాలుగు అదనపు తరగతి గదులను నిర్మించ తలపెట్టారు. అందులో భాగంగా శు క్రవారం వారి కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాలలో భూమి పూజ చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోర బాల గంగాధర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి కూతురు శ్రీమతి శ్రావణరెడ్డి ,శ్రీ నిశాంత్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ శ్రీ ఆకుల శ్రీనివాస్ ,ఉపసర్పంచ్ శ్రీ పెలిమెల్లి భూమయ్య ,పాలకవర్గ సభ్యులు, చైర్ పర్సన్ శ్రీమతి మమత , జక్కా యాదిరెడ్డి ,పైళ్ళ యాదిరెడ్డి , శ్రీ చాడ సుఖనందన్ రెడ్డి ,శ్రీ



పబ్బతి కృష్ణారెడ్డి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతికృష్ణవేణి ,అబ్రహం ,వెంకటేశ్వర్లు ,సత్యం , ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదిమహావిష్ణు దేవస్థానంలో డీఎస్పీ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ( ప్రజాజ్యోతి ): ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవలమ్మ నాగారంలోని శ్రీశ్రీశ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి అభిషేకం, సుదర్శన నారసింహ హోమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వేడుకల్లో చౌటుప్పల్ డీఎస్పీ పాటోళ్ళ మధుసూదన్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి డీఎస్పీ మధుసూదన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గ్రామ కార్యదర్శి మృతి

**హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదం లో గ్రామ కార్యదర్శి మృతి చెందిన సంఘటన శు క్రవారం ఉదయం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.అనుముల మండలంలోని పులిమామిడి గ్రామ కార్యదర్శి అవుట మోహన్ రావు(55) నల్లగొండ నుంచి పులిమామిడి విధులకు వెళుతుండగా కనగల్ మండలం లింగోటం స్టేజి సమీపంలో డీసీఎం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.నల్లగొండ నుంచి ఉద్యోగరీత్యా పులిమామిడికి తన వాహనంపై వస్తుండగా వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామ కార్యదర్శి మోహన్ రావు మృతి పట్ల గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

**మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి**



మునగాల ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా ఈరోజు మునగాల పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు నాఖాబంది నిర్వహించి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రభుత్వము రోడ్డు భద్రత పట్ల అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసుకున్నప్పటికీ అనేక చోట్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఈ రోడ్డు ప్రమాదాలకు కారణం వాహనదారుల, ప్రజల అజాగ్రత్త, మానవ తప్పిదం అని అన్నారు. రోడ్డు నియమాలు ముందస్తు జాగ్రత్తల పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేపట్టామని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పిల్లలకు వాహనాలు ఇస్తే సరదా కాస్తా విషాదమవుతుందని గుర్తు చేశారు. వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారని తెలిపారు.

# రోడ్డు పనులపై మంత్రికి వినతి

నూతనకల్.. ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామం నుండి తొమ్మిది కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన రోడ్డు పనులను పున ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో మినిస్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ వినతి పత్రం అందజేసినట్లు తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా రోడ్డు పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు



# నూతన గాయత్రి బ్యాంకు ప్రారంభోత్సవం

**వాణిజ్య బ్యాంకులు ఏర్పాటు చేయడం అభినందనియం**

**నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

**గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు సత్వర సేవలు అందించాలి**

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

నల్లగొండ టౌన్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)





సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని వాణిజ్య బ్యాంకులకు సంబంధించి శాఖలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు, మరియు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని 25 వ వార్డు దేవరకొండ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది గాయత్రి కో-పరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నల్గొండ శాఖ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్యాంకుకు వచ్చే పట్టణ,గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు సత్వర సేవలు అందించాలని కోరారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాపార, వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగూరి నవ్య శ్రీ రాఖి, 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ రమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్, గాయత్రి బ్యాంక్ జీఎంలు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ వర్మ, రవీందర్, ఏజీఎంలు వనమాల వనిత, వంశీకృష్ణ, ఏరియా బిజినెస్ మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ జూనియర్ అసిస్టెంట్లు మసీయుద్దీన్, రాజు వినోద్, క్లర్క్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లంచర్ల వరలక్ష్మి మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషి వరలక్ష్మి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నా చంద్రశేఖర్**

మునగాల ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్లవరలక్ష్మి మృతి అత్యంత బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఆమె పార్థివ దేహాన్ని ఆయన సందర్శించి ఆమె పార్టీవ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు, అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వరలక్ష్మి పార్థివదేహాన్ని సందర్శించి ఆమె మృతదేహం పై పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ మునగాల పరగాన ప్రజా పోరాటాల నిర్వహణలో రఘునాథం కారు నిర్వహించిన ఉద్యమాలలో వరలక్ష్మి సహకారం మరువలేనిది అని, రఘునాథం అజ్ఞాతంలో ఉన్నప్పుడు 9 మంది సంతానంతో తన కుటుంబాన్ని తన రెక్కల కింద సాధుకుని అటు ఉద్యమానికి ఇటు కుటుంబానికి వారధిగా నిలిచిన ఉద్యమ శ్రేయోభిలాషివరలక్ష్మి అన్నారు, ఆమె మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని, అయినా వారి జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉంటాయి అన్నారు, సాయుధ పోరాట కాలంలో గానీ ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో గాని నిరంతరం రఘునాథం ఆ పనిలో నిమగ్నమై ఉన్న సందర్భాలలో అనేకమంది నాయకులు కార్యకర్తలు, కుటుంబ శ్రేయోభిలాషులు మరెందరో ఆ ఇంటికి వస్తూ పోతుండే వారిని, వారందరికీ భోజనాలు సమకూర్చే పనిలో కొన్ని సంవత్సరాలుగా ఆమె రాత్రి పగలు అని తేడా లేకుండా ఇంటికి వచ్చిన వారిని భోజనం పెట్టి కమ్యూనిస్టు ఉద్యమానికి కన్నతల్లిలా ఆదరించిందని ఆమె సేవలను ఈ సందర్భంగా కొనియాడారు, మునగాల పరగాన ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరణ కోసం ఆమె నిర్వహించిన పాత్ర మరువలేనటువంటిది అని ఆ వ్యక్తుల యొక్క జ్ఞాపకాలు ఈనాటి సమాజం గుర్తుంచుకోవాలని అలాంటి ఉద్యమ నేపథ్యానికి సారథ్యం వహించిన కుటుంబంలో జీవించటం మరణించటం గొప్ప సాహసం అని ఆమెకు విప్లవ జోహార్లు అర్పించారు, ఈ కార్యక్రమంలో ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అరవపల్లి శంకర్, ఓరుగంటి రవి, ఆమె కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండ సత్యనారాయణ, గిరి, అనసూయ, శ్రీదేవి, విజయలక్ష్మి, శారద, పద్మ, మణి తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ పిర్యాదు.. ఎఫ్ఐఆర్ నమోదు



**నూతనకల్... ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా ఎస్పీ సూచన మేరకు నూతనకల్ ఎస్సై తక్షణ చర్యలు చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని బక్క హేమలతతండ గ్రామానికి చెందిన పాతులోతు శాంత భర్త సామ్య ఫోన్ ద్వారా తనపై దాడి జరిగిందని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై నాగరాజు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఫిర్యాదుదారుల నుండి లిఖిత పూర్వక దరఖాస్తు స్వీకరించారు. అక్కడికక్కడే ఆన్సైట్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఫిర్యాదుదారులకు ఎఫ్ఐఆర్ కాపీ అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పరిశీలన..

నూతనకల్..ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని సోమ్లా తండా, దిర్శనపల్లి గ్రామాలను శుక్రవారం సెంట్రల్ బృందం సభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా సెంట్రల్ బృందం సభ్యులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన పనుల పురోగతిని ప్రత్యక్షంగా క్షేత్ర సందర్శన చేసి పరిశీలించారు.సోమ్లా తండా సమీపంలోని కందగట్ల గుట్టపై చేసినటువంటి కందకాల పనులను పరిశీలించి అక్కడి కూలీలతో మాట్లాడి జరిగిన పనిపై సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో పెంచినటువంటి నర్సరీనీ, వివో బిల్డింగ్ పనులను పరిశీలించి సంబంధిత మండల సిబ్బందిని అభినందించారు.ఇలాంటి మంచి పనులు కూలీలకు ఉపయోగపడుతూ, గ్రామానికి ఉపయోగపడే పనులను ఇంకా మరెన్నో చేయాలని సూచించారు. అనంతరం దిర్శనపల్లి గ్రామంలో చేపట్టిన పీడర్ కాలువను,రోడ్ల వెంట నాటిన మొక్కలను,చేపల చెరువును పరిశీలించి చెరువులో చేపలను పెంచుతున్నారా లేదా అనే విషయాన్ని గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్యను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బృందం సభ్యులు సంజయ్ కుమార్, దిల్ కుష్ మీనా, సంజయ్ పాండే, జాగృతి రాయ్,వీరితోపాటు సిఆర్డి శ్యామల, అఖిద్ ఖాన్, సూర్యాపేట డిఆర్డిఏ డిఆర్డిఓ శిరీష,డిఎల్ పి ఓ నారాయణరెడ్డి, ఏపీ డి పవన్ కుమార్, పి ఆర్ ఈ ఈ మాధవి, పి ఆర్ డిఈ లింగ్యా నాయక్,ఎంపీడీవో సునీత,పి ఆర్ ఏ ఈ కళ్యాణ్, ఏపీవో మామిడి శ్రీరాములు,టిఏ లు, పంచాయతీ కార్యదర్శులు, సోమ్లా తండా సర్పంచ్ గుగులోత్ దీప శంకర్ నాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జె ఎస్ ఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

## అన్ని రకాల వెరైటీ బిర్యానీలు అందుబాటులో




**నల్గొండ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**

ఆహార ప్రియుల కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలోని దేవరకొండ రోడ్డు లో గల గాంధీ న్యూరో హాస్పిటల్ భవనంలో ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్లో నూతనంగా ఏర్పాటు చేసిన జె ఎస్ ఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ శుభారంభం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభమవడం అభివృద్ధికి సంకేతమని తెలిపారు. ప్రజలకు,సూచి,శుభ్రత, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. జే ఎస్ ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు ఈ సందర్భంగా జెఎస్ఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు జమాండ్ల శేఖర్ రెడ్డి మాధవి మాట్లాడుతూ.. మా రెస్టారెంట్ కి వచ్చే వినియోగదారులకు సూచి శుభ్రత నాణ్యత తో పాటు మంచి రుచికరమైన వెరైటీ పదార్థాలతో పాటు ఉత్తమ సేవలను అందిస్తామని తెలిపారు మా ప్రత్యేకత హైదరాబాద్ శైలి బిర్యానిలు, అన్ని రకాల వెరైటీలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ వంగూరి నవ్య రాఖీ, దేప నరేందర్ రెడ్డి, గన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఒంగుటి చరణ్, రావుల రాంరెడ్డి స్థానిక ప్రముఖులు, వ్యాపారులు,సిబ్బంది ,ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో చెక్కరస్థానం ఘనంగా పూజలు



